




“కవన కిరణాలు-2” కవితా సంకలనం ఆవిష్కరణలో విజయ రామిగిరి, గంజాం భ్రమరాంబ, సాహిత్య ప్రకాష్, తులాల సవరమ్మ, శివ మంచాల, ఆవిష్కర్త డా॥ నందిని సిధారెడ్డి, దేవానంద్ నాగేల్ల, మౌనశ్రీ మల్లిక్, గూడూరు ప్రభంజన్, వెల్మజాల నరసింహ, గీతా శైలజ, జూపూడీ సుధారాణి, స్వాతి క్రిష్ణ, ఎం.పి. స్వర్ణలత







# అంగ రంగ వైభవంగా “కవన కిరణాలు” ద్వితీయ వార్షికోత్సవం

ఆదిలాబాద్ నుండి రాత్రి బస్సులో ప్రయాణమై ఉదయం 6 గంటలకే రవీంద్ర భారతి చేరుకున్నాను అని ఒక కవయిత్రి. సోలాపూర్ నుండి కారులో బయలుదేరి ఉదయంవే చేరుకున్నామని మరో కవి. విశాఖపట్టణం నుండి నేను కూడా చేరుకున్నానని ఇంకో కవయిత్రి. ముంబయి నుండి ఇప్పుడే చేరుకున్నానని మరికొందరు. శ్రీకాకుళం నుండి రాత్రంత ప్రయాణం చేసి సభాస్థలిలో వున్నానని ఓ డిప్యూటీ కలెక్టర్. సమయపాలన పాటించామని మీ అందరికీ మా ఆహ్వానమని మద్రాసు, కర్నూలు, కరీంనగర్ ఇలా కవులు కవయిత్రుల వాట్సాప్ మెసేజ్‌లు. “కవన కిరణాలు వాట్సాప్ గ్రూప్” ఓపెన్ చేసి చూస్తే ఇలాంటి మెసేజ్‌లు ఎన్నెన్నో కన్పించాయి.

విషమం ఏమిటంటే.. నవీ ముంబాయికి చెందిన ‘కవన కిరణాలు’ తెలుగు సాహితీ సమాఖ్య ద్వితీయ వార్షికోత్సవాలు, రెండు గ్రంథాల ఆవిష్కరణ మార్చ్ 24 బుధవారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, ‘కవన కిరణాలు’ తెలుగు సాహితీ సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే సభకు విచ్చేస్తున్న ఆయా ప్రాంతాల నుండి సభాస్థలికి చేరుకున్న కవులు కవయిత్రుల ఆనందోత్సవాల పలకరింపులు.

గత సంవత్సరం ఇదే వేదికపై మొదటి ‘కవన కిరణాలు’ కవితా సంకలనం ఆవిష్కరణ జరగడం. అప్పుడు సుమారు వంద పేజీలతో వెలువడిన కవితా సంకలనం ఇపుడు శివమంచాల సంపాదకత్వంలో 108 మంది కవుల కవయిత్రుల కవితలతో 500 పేజీలతో ఆవిష్కరణ జరగడం విశేషం. ఈ గ్రూపు అనతికాలంలోనే ఎంతోమంది కవులను ఏకం చేసి వారి వారి కవిత్వంలో మెరుగులు దిద్దుతు మెరుపులు కురిపిస్తున్న వైనం ఆశ్చర్యపరుస్తుంది. ఈ గ్రూపులో దేశంలోని ఆయా రాష్ట్రాలతోపాటు ఆయా దేశాల తెలుగు కవులు పాలుపంచుకోవడం సహకార పద్ధతిలో కవితా సంకలనాలు వెలువరించడం, కవిత్వ పోటీలు నిర్వహించడం, బహుమతులు ప్రకటించడం, కవిత్వంలో తర్ఫీదులు ఇవ్వడంతోపాటు స్నేహ పరిమళాలతో ఈ సంస్థ ఓ కుటుంబ సభ్యులుగా కొనసాగుతోంది.

ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడైన కవి శివ మంచాలతో పాటు కార్యాచరణ సమితి, పరిశీలన సమితి, ఫౌండింగ్ కమిటీ మరియు సంస్థకు చెందిన వాట్సాప్ గ్రూప్ సభ్యులందరి అండదండలతో ముందుకు సాగుతోంది.

సరిగ్గా ఉదయం 9 గంటలకల్లా అతిథులతో కవులు కవయిత్రులతో సభాస్థలి రవీంద్రభారతిలోని మొదటి అంతస్తులో గల సమావేశ మందిరం నిండు కుండలావుంది. తిరుపతికి చెందిన కవయిత్రి గంజాం భ్రమరాంభ స్వాగత వచనాలతో ప్రారంభమై కవయిత్రి యం.వి. ఉమాదేవి రాసిన పాటను కవయిత్రి, గాయని విజయ రామగిరితో పాటు గీతాశైలజ, జూపూడి సుధారాణి, గంజాం భ్రమరాంభ, స్వాతికృష్ణ సన్నిధి, యం.పి. స్వర్ణలతలు అద్భుతంగా పాడి అందరినీ ముగ్ధులను చేశారు.

సభకు అధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేసిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శివమంచాల మాట్లాడుతు... కవులను ప్రోత్సహించే నిమిత్తం వారు రాసిన రచనలను సంకలనాలుగా, సంపుటాలుగా తీసుకువస్తు సహకరించడంతో పాటు ప్రతి సంవత్సరం సాహిత్యంతోపాటు సామాజికంగా సేవలందించే వారికి “సాహిత్య, సమాజ విశిష్ఠ సేవారత్న జాతీయ పురస్కారం” అందజేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సంవత్సరంనకుగాను సమాజసేవకులైన కవి, రచయిత దేవానంద్ నాగెల్లకు ఈ పురస్కారంతో సత్కరిస్తున్నామని







































బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర అధ్యక్షులు దేవానంద్ నాగేళ్లకు "సాహిత్య, సమాజ విశిష్ట సేవారత్న జాతీయ పురస్కారా"న్ని అందజేస్తున్న అతిథులు

తెలిపారు. ఈ సంస్థ దిన దినాభివృద్ధి చెందడానికి సభ్యుల పూర్తి సహకారం ఉండడం అదృష్టంగా భావిస్తున్నానని, పరోక్షంగా ఎందరెందరో అండగా వుండడం వారందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డా॥నందిని సిధారెడ్డి "కవన కిరణాలు-2" కవితా సంకలనం ఆవిష్కరించారు. సాహిత్యం మనుషులకు సంస్కారం నేర్పుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు సాహిత్యం పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఆయా ప్రాంతాల కవుల కవితలను గుదిగుచ్చి కవన కిరణాలు వెలువరించిన శివ మంచాల అభినందనీయులని, ఇందులోని ప్రతి కవిత భావోద్వేగ ప్రతిబింబాలన్నారు.

ఈ సంవత్సరంకుగాను "బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర అధ్యక్షులు దేవానంద్ నాగెళ్ళకు "సాహిత్య, సమాజ విశిష్ట సేవారత్న జాతీయ పురస్కారాన్ని" అతిథులు అందజేసి ఘనంగా సత్కరించారు.

వెల్మజాల నరసింహ రచించని "అగ్నిశిఖ" కవితా సంపుటిని ఆవిష్కరించిన మరో ముఖ్య అతిథి నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతు... యువకవి వెల్మజాల నరసింహ కవిత్వం సహజ సిద్ధంగా వుందని వాస్తవ ప్రతిరూపాలే ఈ కవితలని అభినందించారు. కవన కిరణాలు సంస్థను స్థాపించి దిగ్విజయంగా ద్వితీయ వార్షికోత్సవం జరుపుతున్న కవి శివమంచాలను అభినందించారు. ఆయా ప్రాంతాల కవులను ఏకం చేసి ముఖ్యంగా కవయిత్రులు ఎక్కువగా పాల్గొనేల సాహిత్య కృషి చేస్తున్న శివమంచాల ఇది తన ఒక్కడి కృషికాదని, సమిష్ఠికృషితో అందరి సహకారంతో నిర్వహించబడుతున్న కృషి ఫలితమని ప్రకటించడం శివమంచాల వ్యక్తిత్వం ఎంతో గొప్పదని భావించవచ్చని అన్నారు.

కవిత్వం కష్టాలను దూరం చేస్తుందని, అహాన్ని తగ్గించి ప్రేమను పెంచుతుందని, ప్రేమను పంచుతుందని కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుందని బైస దేవదాసు అన్నారు. "సాహిత్య సమాజ విశిష్ఠ సేవారత్న జాతీయ పురస్కారం" అందుకున్న ముంబైకి చెందిన సాహిత్య, సమాజ సేవకులైన కవి, రచయిత దేవానంద్ నాగెల్లను ఆయన అభినందించారు. కరీంనగర్ వాసిని ముంబైలో కూలీస్థాయి నుండి కోటీశ్వరున్నయ్యానని, కృషితో ఆర్థిక స్థోమత పెరిగిందనీ, అయితే కవిగా తనకు ఆత్మ సంతృప్తినిచ్చిందని "సాహిత్య సమాజ విశిష్టసేవా రత్న జాతీయ పురస్కార" గ్రహిత బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్రశాఖ అధ్యక్షులు దేవానంద్ నాగెల్ల అన్నారు. ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతను పెంచిందని, నా సాయశక్తులా సహకారం అందించ కృషి చేస్తానని తెలిపారు. పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు కవనకిరణాలు సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.



గురువారంరోజు రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు "కవన కిరణాలు-2" కవితా సంకలనాన్ని అందజేస్తున్న శివమంచాల, దేవానంద్ నాగేళ్ల తదితరులు.



"అగ్నిశిఖ" కవితా సంపుటి రచయిత వెల్మజాల నరసింహ మాట్లాడుతు.. తనను కవిగా ఈ సమాజానికి పరిచయం చేసిన కవన కిరణాలు సంస్థకు ముఖ్యంగా శివమంచాల, దేవానంద్ నాగెళ్ళకు ధన్యవాదాలు తెలిపారు. తన కవితా సంపుటిని తల్లిదండ్రులు లింగయ్య, మారెమ్మలకు అంకితం ఇచ్చారు.

ప్రముఖుల సాహిత్యాన్ని అధ్యయనం చేయడం వల్ల మంచి కవిత్వాన్ని రాయగలమని ప్రముఖ కవి సినీ, టీవీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ అన్నారు. "అగ్నిశిఖ" కవితా సంపుటిని తన తల్లిదండ్రులకు అంకితమిచ్చిన యువకవి వెల్మజాలనరసింహను అభినందించారు.

అవార్డుల కోసం, సన్మానాల కోసం కవిత్వం రాయవద్దని కవిత్వం గొప్పగా రాస్తే వాటంతటవే అవార్డులు వస్తాయని బాగా చదవగలిగితేనే గొప్ప కవిత్వం రాయగలరని ప్రముఖ కవి, టీవి యాంకర్ సాహిత్య ప్రకాశ్ తెలిపారు.

ముంబైకి చెందిన ప్రముఖ కవి, రచయిత అంబల్ల జనార్ధన్ మాట్లాడుతు.. ఈ సభలో పాల్గొన్నందుకు తనకు ఎంతో ఆనందంగా వుందని, సంస్థను విజయవంతంగా నిర్వహిస్తున్న శివమంచాలను, సంస్థ సభ్యులను అభినందించారు.

శ్రీకాకుళం నుంచి వచ్చిన డిప్యూటీ కలెక్టర్ తులాల సవరమ్మ గ్రంథ సమీక్ష చేశారు. కవులను, కవయిత్రులను అభినందించారు. శివమంచాలతో తనకున్న అనుబంధాన్ని గూడూరు ప్రభంజన్ వివరించారు.

తెలంగాణ మావన హక్కుల సంఘం అధ్యక్షులు వి.ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కవులందరినీ జ్ఞాపికలతో అతిథులు ఘనంగా సత్కరించారు.

చివర గంజాం భ్రమరాంబ వందన సమర్పణ చేశారు.

-స్వేచ్ఛ





"అగి శిఖ" కవితా సంపుటి ఆవిష్కరణలో ఆవిష్కర్త బైస దేవదాసు, శివమంచాల, డా॥నందిని సిధారెడ్డి, రచయిత వెల్మజాల నరసింహ, దేవానంద్ నాగేళ్ల, అంబల్ల జనార్ధన్. మౌనశ్రీ మల్లిక్, రచయిత తల్లిదండ్రులు లింగయ్య, మారెమ్మ. ● రచయితను సత్కరిస్తున్న అతిథులు.

























